## దేవుని స్వరూపమందు సృజింపబడినవారెవరు?
## పురుషుడా, స్త్రీయా లేక ఇద్దరా?

**Key Term**
***imago Dei***
Latin for "image of God"

స్త్రీ పురుషులిద్దరూ దేవుని స్వరూపమందు సృజింపబడ్డారు. దేవునిద్వారా సృష్టింపబడిన స్త్రీ పురుషులు దేవునికి అతీతమైనవారు కారు. దేవుని సృజనాత్మక ముద్ర మనమీద కూడా వున్నది. ప్రతి మనిషికి సృష్టికర్తయైన దేవుని స్వాభావిక విలువలు ఇవ్వబడ్డాయి. ఈ అర్హతను మనము సంపాదించుకున్నది కాదు. పుట్టుక సమయములో బాల బాలికలకు దేవుడు తన స్వరూపమును ముద్రించే ప్రయత్నం చేయడు. వారి గర్భధారణలోనే ప్రతి బిడ్డకు దేవునియొక్క స్వరూపము ముందుగానే ముద్రించబడి వుంటుంది.

ఆదికాండము 1:27లో..

"దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను,
దేవుని స్వరూపమందు వానిని సృజించెను,
స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను" చెప్పబడింది.

**సృష్టియొక్క పర్వత శిఖరము!**

దేవుని సృష్టిలో స్త్రీ పురుషులు అద్భుతమైన కిరీటము వంటి వారు. దేవుడు ఆదికాండము 1:26 లో అన్నాడు - "దేవుడు మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము" (సేం = నీడ, ప్రతిబింబము) "మన పోలికచొప్పున" (డిమత్ = పోలిక). మానవులలో తప్ప సృష్టిలో ఇక దేనిలో కూడా దేవుని స్వరూపము లేదు. వారు దేవుని ప్రతిబింబమనుటకు మొదటి సూచన ఏమిటి? ఏలుటకు ..... వారికి అధికారశక్తి ఇవ్వబడింది. స్త్రీ పురుషులు ఒకరినొకరు ఏలుట కాదుగాని ఇద్దరు కలిసి సృష్టిని ఏలాలి. దేవుడు తన స్వరూపాన్ని మానవులకిచ్చుటలో గొప్పగా సంతోషించాడు. అయన ప్రజలను సృష్టించిన తర్వాత "ఇది చాలా మంచిది" అని (ఆదికాండము 1:31) సెలవిచ్చాడు.

**ప్రజలు దేవుని స్వరూపమందు ఏ విధంగా సృష్టింపబడ్డారు?**

దేవుని కాళ్లు చేతులకు పది వ్రేళ్లు వున్నాయా? లేదు! మనము దేవుని స్వరూపమందు సృష్టింప బడుటలో ఆత్మీయపరులముగాను, వివేకముగలవారముగాను, సృజనాత్మకతగలవారముగాను,

సంబంధబాంధవ్యాలు గలవారముగాను, సృష్టిని సంరక్షించేవారముగాను సృజింపబడ్డాం. మనము ప్రేమించే త్యాగంచేసే ఎన్నుకునే సామర్థ్యతను కలిగివున్నాము. దేవుని సృష్టిని కాపాడుటలో మనము గృహనిర్వాహకులమై యున్నాము. దేవుడు ఎలాగైతే ఏడవదినమున తన సృష్టికార్యములను విరమించాడో, ఆ విధంగా మనము కూడా మన పనిని విరమించుకొనుటకును, విశ్రాంతి తీసికొనుటకును నిగ్రహశక్తిని కలిగివున్నాము.

**మంచి గుణలక్షణాలు దేవుని స్వారూప్యతను చూపించేవిగా వుంటాయి**

దేవుని స్వాభావిక లక్షణాలను స్త్రీ పురుషులిద్దరు కూడా బయలుపరిచేవారుగా వున్నారు. దేవుడు ప్రేమించేవాడుగాను, పెంచిపెద్దచేసేవాడుగాను, సంరక్షించేవాడుగాను, అవసరతలు తీర్చేవాడుగాను వున్నాడు. సహజంగా ఈ కార్యాలు పురుషులు ద్వారా జరిగించబడేవిగా వున్నాయి. ఒక ప్రేమగల తండ్రి తన బిడ్డకు డైపర్ మార్చుట తల్లి ఆ బిడ్డను మృదువుగా లాలించుటనేవి దేవుడు మనలపు పెంచిపోషించుటను సూచించేవిగా వున్నాయి.  నీటిలో మునిగిపోతున్న బిడ్డను కాపాడుటకు తండ్రి ఎలాగు ఆ నీటిలోకి దూకుతాడో, రోడ్డు దాటించే సమయములో తల్లి తన బిడ్డయొక్క చేతిని ఎంత జాగ్రత్తగా పట్టుకుంటుందో అనేవి దేవుని కాపుదలను తెలియ చేస్తున్నాయి.

**Key Term** אדם

***adam*** **- mankind, humankind**

మానవ సృష్టిని గూర్చి ఆదికాండము 5:1-2 వివరించుచున్నది:

> “దేవుడు ఆదామును సృజించిన దినమున
> దేవుని పోలికగా అతనిని చేసెను. మగవానిగాను ఆడుదానిగాను వారిని సృజించి
> వారు సృజింపబడిన దినమున వారిని ఆశీర్వదించి వారికి నరులని పేరు పెట్టెను”

ఈ వచనాన్ని బట్టి చూస్తే, ఆదాము అనేది మానవుని మొదటిపేరు కాదని, ఈ పేరులో స్త్రీ పురుషులిద్దరూ కలిసి వున్నారని తెలియచున్నది. వారిద్దరు దేవుని స్వరూపాన్ని కలిగివుండి సమస్త మానవాళికి మూలకారకులుగా వున్నారు.

**ముగింపు**

దేవుడు స్త్రీ పురుషుల నిద్దరిని తన స్వరూపములో సృష్టించాడు. కాబట్టి మనలో స్త్రీ పురుషులిద్ద రిని దేవుని స్వారూప్యము గలవారని విలువగా ఎంచుకుంటు ఒకరినొకరు గౌరవించుకోవాలి. సమస్త ప్రజలలో వున్న ఈ స్వాభావిక విలువలను గుర్తించాలని దేవుడు తన ప్రజలను కోరుచున్నాడు. మనము దీనిని చేసినప్పుడు మన సృష్టికర్తను గౌరవించినవారమవుతాము!

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అధ్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?